విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



బుధవారం 06, మార్చి - 2024 4 పేజీలు

విజయసాయిరెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర-ఉదయగిరి : నియోజకవర్గ పరిధిలోని దుత్తలూరు మండల ఎంపీపీ చేజర్ల జయంత్ రెడ్డి, మాజీ కమ్మవారిపాలెం సొసైటీ అధ్యక్షులు చేజర్ల చాలామరెడ్డి,మాజీ మండల కన్వీనర్ వాసుపల్లి వెంకటేశ్వర్లు రెడ్డి,తాడేపల్లి లోని సిఎం ఓ కార్యాలయంలో రాజ్య సభ సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వి విజయ్ సాయి రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పార్లమెంట్ అభ్యర్థి గా గౌరవ ముఖ్య మంత్రి వర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు ఎంపీగా విజయ్ సాయి రెడ్డిని ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు..

ఓటమి భయంతో నారాయణపై కక్ష సాధింపు చర్యలు :ఎమ్మెల్యే కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నారాయణవిద్యాసంస్థలు,దానికిసంబంధించిన వ్యక్తుల ఇళ్లపై ఇవాళ పోలీసులు నిర్వహించిన సోదాలపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులుబరితెగించివ్యవహరిస్తున్నారనివిమర్శించారు.నెల్లూరులోని వారి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి అనేక మంది తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని అన్నారు. టిడిపి%--%జనసేన ఉమ్మడిసభలకు కూడాజనంభారీగా తరలి వస్తున్నారని, ఈ క్రమంలో ప్రభుత్వం టిడిపిని ఇబ్బంది పెట్టేందుకు పోలీసులను వాడుకుంటుందని ఆరోపించారు. ఇవాళ ప్రభుత్వం బరితెగించి ప్రవర్తించిందని, మాజీ మంత్రి నారాయణను వేధింపులకు గురిచేస్తుందన్నారు. గడచిన ఐదేళ్లలో నారాయణపై రాష్ట్రంలోని అనేక పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు చేశారన్నారు. ఇటీవలే నకిలీ మందుల పేరుతో నారాయణ మెడికల్ కళాశాలలో విధ్వంసం సృష్టించారని ధ్వజమెత్తారు. ఇవాళ పోలీసులు నారాయణ అనుచరులు, వ్యాపారస్తులపై తనిఖీల పేరుతో దాడులు నిర్వహించి భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు. నారాయణ రహస్యాలు చెప్పాలంటూ పోలీసులు బెదిరించారని శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. ఇంటిలిజెన్స్ చీఫ్ రామాంజనేయులు, సిఐడి చీఫ్ రఘురామిరెడ్డిలు వైసీపి ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని, పోలీసు శాఖలో 90 శాతం మంది నిజాయితీగా ఉన్నారని, మిగిలిన 10 శాతం మందే వైసీపి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. నెల్లూరు జిల్లాలో కూడా ఇద్దరు పోలీసు అధికారులు వైసీపి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని, వారి వ్యవహారాలను ఆధారాలతో సహా త్వరలోనే బయటపెడతానని కోటంరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ అరాచకాలపై కేంద్ర ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలని, ఇవాళ జరిగిన

2

బిజెపిని ఓడించడమే ఇండియా లక్ష్యం

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య స్పష్టీకరణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : దేశంలో రానున్న ఎన్నికల్లో బిజెపిని దానికి మద్దతు పలుకుతున్న పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కోటారెడ్డి భవన్ సిపిఐ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటి కూడా అమలు చేయలేదని రాష్ట్ర విభజనలో ఏపీకి ఇచ్చిన ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్ట్, విశాఖ రైల్వే జంక్షన్ , విశాఖ హక్కును కార్పొరేషన్ శక్తులకు అప్పనంగా అమ్ముతుందని ,ఇంకా అనేక హామీలు ఇచ్చిందని బిజెపి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్న ఒక్క హామీలను కూడా నెరవేర్చలేదని పైగా దేశంలో అరాచక పాలన నడుస్తూ పేదలపై దాడులు చేస్తూ గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన అనేక చట్టాలను మార్చి నల్ల చట్టాలను చేస్తూ కార్పొరేట్లకు కొమ్ము కాస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా రైతుల పై నల్ల చట్టాలను తెచ్చి రైతులకు కనీసం మద్దతు ధర కల్పించకుండా రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని ఢిల్లీ నడిబొడ్డులో నిరసన తెలియజేస్తున్న రైతులపై కేసులు పెట్టించి వారిపై దాడులు చేస్తూ భయభంత్రులకు గురిచేస్తుందని ఆయన అన్నారు. అందుకే 2024లో బిజెపి ఓడించటమే లక్ష్యంగా ఇండియా కూటమి ఏర్పడిందని రానున్న ఎన్నికల్లో ఇండియా కోటమే విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి టిడిపి జనసేన బిజెపికి దాసోహం అంటూ వారు తెచ్చిన చట్టాలకు షర్తు సభలలో మద్దతు ఇస్తూ ఏపీ ప్రజలను తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ఏపీలో కూడా బిజెపికి వత్తాసు పలుకుతున్న పార్టీలను ఇంటికి సాగనంపాలని సిపిఐ సిపిఎం కాంగ్రెస్ కూటములను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్‌బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్ పాల్గొన్నారు.

భద్రతపై ప్రత్యేకదృష్టి -కృష్ణపట్నంపోర్ట్ సీఈఓ జి.జె.రావు

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు : భద్రతపై ఆదాని కృష్ణపట్నం పోర్టు ప్రత్యేకమైన ప్రత్యేకమైన ప్రత్యేకమైన దృష్టి కలిగి ఉంటుందని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జి జె రావు పేర్కొన్నారు 53వ జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కృష్ణపట్నం పోర్టులో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ర్యాలీని ప్రారంభించారు అనంతరం పోర్టు సీఈవో జీజే రావు మాట్లాడుతూ ఆదాని కృష్ణపట్నం పోర్ట్ లో భద్రతా ప్రమాణాలు పాటించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ప్రత్యేక విభాగం కలిగి ఉందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. పోర్టులో భద్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రత పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా పని సమయాల్లో భద్రతాచార్యులు పాటించడం వలన ప్రమాదాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి పనులు సాగించాలని ఆయన సూచించారు. ర్యాలీ సందర్భంగా ప్రతి ఒక్కరూ భద్రతా ప్రమాణాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం భద్రతపై వివిధ విభాగాల్లో ఉద్యోగులు కార్మికులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ రాజన్ బాబు సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్ సేఫ్టీ హెడ్ రామకృష్ణ, రమేష్ బాబు, వివిధ విభాగాలహెచ్ఓడీలు,ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వరి పొట్టదశలో జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : వరి పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు అనేక తెగుళ్లు ఆశిస్తాయని అలాంటి వాటి పట్ల రైతులు జాగ్రత్తలు వహించాల్సి ఉంటుం దని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయకుమార్ తెలి పారు. మంగళవారం మండ ంలంలోని పలు గ్రామాలలో రైతులు వేసిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి వెన్ను దశ లో ఉన్నదని, ఈ సమయంలో వరి పైరు పై అక్కడక్కడ గింజల పై నల్ల మచ్చలు, తాలు గింజలు ఉండడం గమనించడం జరిగిందన్నారు .ఇది బ్యాక్టీరియా, కంకి ఎండు తెగులు, కంకి నల్లి ప్రభావం వలన ఏర్పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ప్రధానంగా ఈ సమస్యను కేఎన్ఎం, ఆర్ ఎన్ ఆర్ రకాలపై ఎక్కువగా ఉందన్నారు. దీని నివారణకు ప్రోపి కేనాజోల్ ఒక లీటర్ నీటికి ఒక మిల్లీ లీటర్, స్పైరో మెసిపిన్ ఒక లీటర్ నీటికి ఒక మిల్లీలీటర్ చొప్పున పంటపై పిచికారి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్నారాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు గోవర్ధన్, రైతులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచింది జగనన్నే

మళ్లీ గెలిచేది వైఎస్సార్సీపీనే : మెనిఫెస్టోలో చెబితే తప్పక చేస్తాం

సంక్షేమం, అభివృద్ధికి రూ.10.94 కోట్ల నిధులు

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ప్రజాసంకల్ప పాదయాత్రలో ప్రతి పేదవాడి కష్టాన్ని తెలుసుకుని ముఖ్యమంత్రి అయ్యాక ఐదేళ్ల పాటు సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని, ప్రజలందరీ ఆశీర్వాదంతో మళ్లీ గెలిచేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయేనని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయాభవయాత్రలో భాగంగా మంగళవారం చేజర్ల మండలం నడిగడ్డ అగ్రహారం, మాముడూరు గ్రామాలలో నిర్వహించారు. గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జగనన్న సంక్షేమం గురించి ప్రజలందరికి వివరించరు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పర్యటించిన సమయంలో గ్రామస్తులు తెలిపిన పలు అభివృద్ధి పనులకు రూ.40 లక్షలు నిధులు అందచేయడం జరిగిందని వివరించారు. డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా

2

ఓటమి భయంతో నారాయణపై కక్ష సాధింపు చర్యలు :ఎమ్మెల్యే కోటంరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఘటనపై తాను ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానన్నారు. ఎవరు ఎన్ని చేసినా త్వరలో జరిగే ఎన్నికల్లో 160 అసెంబ్లీ స్థానాలకు, 25 పార్లమెంటు స్థానాలను టిడిపి - జనసేన కూటమి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్న నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నారాయణను భయపెట్టాలనుకుంటే ప్రజలు ఇంకా రెచ్చిపోతారని హెచ్చరించారు. వాహనాల కొనుగోలు విషయంలో అభ్యంతరాలు ఉంటే రవాణా శాఖ నోటీసులు ఇవ్వాలే తప్పా పోలీసులతో తనిఖీలు ఏంటని ప్రశ్నించారు. సంబంధం లేని వ్యక్తుల ఇళ్లలో కూడా పోలీసులు తనిఖీలు నిర్వహించి భయభ్రాంతులకు గురిచేశారని పేర్కొన్నారు. విద్యా సంస్థలకు వాహనాలు ఇవ్వాలంటే సొసైటీ పేరుతోనే రిజిస్ట్రేషన్లు చేయాలని గుర్తు చేశారు. రవాణా శాఖకు ఏమైనా చెల్లింపులు చేయాలంటే చేస్తాం కదా అని విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. కేవలం నారాయణ మీద కక్ష సాధింపుల చర్యల్లో భాగంగా పోలీసులు సోదాలు నిర్వహించారని అంటూ ఎవరెన్ని చేసినా నెల్లూరు సిటీలో నారాయణ గెలుపును ఎవ్వరూ ఆపలేరని విజయభాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు.

ప్రజల గుండెల్లో నిలిచింది జగనన్నే

(మొదటి పేజీ తరువాయి)

9780 మంది లబ్ధిదారులకు రూ.10.94 కోట్లు నిధులు అందచేశారన్నారు. రెవెన్యూ వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలతో 153 మంది రైతులకు 243.32 ఎకరాల్లో భూ సమస్యలు పరిష్కారమయ్యాయని వివరించారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికైన నాటి నుంచి 4.50లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగనన్న అందచేస్తున్న అనేక పథకాల్లో భాగంగా 62 మంది విద్యార్థులకు రూ.13.63 లక్షల విలువ చేసే ట్యాబ్ లను అందచేయడం జరిగిందని అన్నారు. సచివాలయంలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమస్యా నమోదు పుస్తకం ద్వారా ప్రజలకు 659 సమస్యల్లో అత్యధిక సమస్యలను పరిష్కరించి వాటిని పరిష్కరించినట్లుగా లబ్దిదారులకు తెలియచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో వాలంటీర్ ద్వారా సచివాలయానికి మీకున్న సమస్యలు తెలిపితే ఎంపీఆర్ ఆమోద్ ద్వారా వాటిని ఆయా శాఖల అధికారులకు పంపి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రజలందరూ జగనన్న సంక్షేమ పాలనను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఐదు సంవత్సరాల నుంచి అందచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు రానున్న రోజుల్లో ఆయా గ్రామాలకు చేయనున్న అభివృద్ధిని వివరిస్తూ విజయాభివయాత్రను నిర్వహిస్తున్నామని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ ఆశీర్వదిస్తే వాలంటీర్, సచివాలయ వ్యవస్థలు కొనసాగుతాయని, ప్రజలందరికి గడప వద్దకే సంక్షేమం లభిస్తుందని, అందుకోసం ప్రజలంతా జగనన్న వెంటే నడవాలని కోరుతున్నామని అన్నారు. దేశంలోనే మెనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 99 శాతం అమలు పరిచి మీ ఇంట్లో మంచి జరిగితేనే నాకు ఓటేయ్యండి అంటూ ముఖ్యమంత్రి జగనన్న ప్రజలను కోరుతున్నారని, ఆయన కోరిన విధంగా 175 కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించి కోరుతున్నామని అన్నారు. అనంతరం మాముడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, మిల్క్ చిల్లింగ్ సెంటర్లను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి లాంఛనంగా ప్రారంభోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ శాశ్వత భవనాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు పీర్ల పార్థసారథి, పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు అన్నలూరు శ్రీనివాసులునాయుడు, బాలిరెడ్డి రమాదేవి, వైఎస్సార్సీపీ నాయకులు తెళ్ల శేఖర్ రెడ్డి, మేకల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

జయహో బీసీ డిక్లరేషన్ సభకు కందుకూరు నియోజకవర్గ బీసీలు

జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : మంగళగిరి లో తెలుగుదేశం పార్టీ చేపట్టిన జయహో బీసీ బహిరంగ సభ, బీసీ డిక్లరేషన్ సభను జయప్రదం చేయడం కోసం కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బీసీ సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో బయలుదేరారు. వాహన ర్యాలీని ఇంటూరి నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు అనంతరం పట్టణంలోని స్వర్గీయ ఎన్టీఆర్, మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్, జగజీవన్ రామ్ విగ్రహాలకు నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు రాష్ట్ర చరిత్రలో బీసీల అభ్యున్నతి కోసం, హక్కుల కోసం పాటు బడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని. అన్న ఎన్టీఆర్ మరియు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలలో అన్ని రకాలుగా బీసీలకు పెద్దపీట వేశారని తెలిపారువైకాపా ప్రభుత్వంలో బిసిలు అన్నీ రకాలుగా మోసపోయారని... వారి నిధులు, హక్కులు కూడా కొల్లాయారని అన్నారు బీసీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే తెలుగు దేశం పార్టీ అధికారం లోకి రావాలని... టిడిపి ప్రభుత్వం రాగానే బిసిల కోసం అమలు చేయబోయే అంశాలపై, ఈ జయహో సభలో డిక్లరేషన్ ప్రకటిస్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ బీసీ జిల్లా అధ్యక్షుడు ముచ్చు వేణు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, పెరుగు నాగరాజు వివిధ మండలాల బీసీ నాయకులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ మహాశిల్పం కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న వివిధ కార్యక్రమాలల్లో భాగంగా గురువారం ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు. రక్తదాతలు ఈ శిబిరంలో పాలగొని విజయవంతం చేయాలని కోరారు.

జీవిత కథను సినిమాగా మలిచిన వర్మకు అభినందనలు : ఎమ్మెల్యే మేకపాటి

వ్యూహం చిత్రాన్ని నాయకులు, కార్యకర్తలతో తిలకించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రతి కుటుంబానికి ఇష్టమైన వైఎస్ కుటుంబంపై, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిల జీవితచరిత్రను సినిమాగా మలిచి ప్రతి ఒక్కరికి వారి జీవితాన్ని, ప్రజల కోసం వారుపడిన తపనను చూపించిన సినీ దర్శకులు రాంగోపాల్ వర్మకు అభినందనలు తెలుపుతున్నామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన వ్యూహం చిత్రాన్ని మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని సినిమా థియేటర్లో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఆయన తిలకించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 సంవత్సరాలు కష్టపడి ప్రతి ఒక్క ప్రాంతంలో ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా పర్యటించి ముఖ్యమంత్రి అయిన వైనాన్ని వివరించారన్నారు. రాంగోపాల్ వర్మ దీని కొనసాగింపుగా ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన సంక్షేమాన్ని సైతం వివరించేలా సినిమాను తీయాలని కోరుతున్నామని అన్నారు. ప్రజా వ్యవస్థలో తప్పొప్పులను చూపే చిత్రాలు ప్రజలు ఆదరించి వాస్తవాలను తెలుసుకునేందుకు ఈ చిత్రం ఉపయోగపడుతుందని, ప్రజాక్షేత్రంలో పర్యటనలతో నిత్యం తీరక లేకుండా ఉండే తాము ఇలా సినిమా చూసేందుకు కొంత సమయాన్ని కేటాయించడం ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఆయన వెంట జెసీయస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, ఎంపీపీలు కేతా వేణుగోపాల్ రెడ్డి, తూమాటి విజయభాస్కర్ రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాసులరెడ్డి, రేవూరు వేణుగోపాల్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

"ప్రకాశం" లో విద్యార్థులకు ధ్యాన కేంద్రం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : ఓపిక, ఓర్పు మానసిక బలాన్ని చేకూరుస్తాయని కందుకూరు పిరమిడ్ స్థాపకులు సాయిరాం పేర్కొన్నారు. ఇవి ధ్యానం ద్వారా లభిస్తాయని స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ ఓపెన్ ఆడిటోరియంలో విద్యార్థులతో ధ్యానం చేయించే కార్యక్రమానికి శ్రీకారం చేశారు. దశాబ్దం క్రితం కందుకూరులో తాము ఆధ్యాత్మిక గురువు పత్రీజి శిష్యులుగా ధ్యాన కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. పలు పిరమిడ్ కేంద్రాలను కూడా స్థాపించ చేసి ధ్యానాన్ని వ్యాపింప చేశామన్నారు. కొన్ని కేంద్రాలలో గంటన్నరకు పైగా ధ్యానం చేసే వ్యక్తులు కందుకూరులో ఉండడం విశేషమన్నారు. విద్యార్థులే హాస్టల్ లో విద్యార్థులకు ధ్యాన ప్రక్రియ నిర్వహించే స్థాయికి తీర్చిదిద్ద గలనని విశ్వాసాన్ని సాయి వ్యక్తం చేశారు. కందుకూరు పట్టణంలో వేలాదిమంది ధ్యానంతో పలు రుగ్మతలను తొలగించుకొని శేష జీవితాన్ని హాయిగా గడుపుతున్న వివరాలను సోదాహరణంగా వెల్లడించారు. కాలేజీలో జరిగే ధ్యాన తరగతుల పట్ల ప్రకాశం యాజమాన్యం ఆసక్తితో ఉందన్నారు. త్వరలో మీతో పాటు ధ్యానంలో సహచరునిగా కళాశాల కరస్పాండెంట్ కె.రామయ్య కూడా పాల్గొనేందుకు ఆమోదించడం విశేషమని విద్యార్థుల హర్షధ్వానాల మధ్య సాయి ప్రకటించారు. కళాశాల అకడమిక్స్ ఇంచార్జి ఎస్.ఎన్ మీరావలి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించి ధ్యానంలో పాల్గొనే వారి సంఖ్యను వందలలో పెంపొందించాలని సాయిరాం వివరించారు.

వీధి దీపాలు లేక ఇబ్బందులు

విశాలాంధ్ర- బిట్రగుంట : బోగోలుమండలం పాత బిట్రగుంట హరిజనవాడలో వీధి దీపాలులేక ఆప్రాంతవాసులుచిమ్మచీకటిలో కాలంగడుపుతున్నారు. నెలలు తరబడి వీధిదీపాలులేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు పంచాయతీ అధికారుల స్థానిక సర్పంచ్ దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోయిందన్నారు తాముపడుతున్న అవస్థలు పసుపులేటిసుధాకర్ కు తెలుపగా తక్షణం స్పందించి ఆయన సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు ద్వారా సోమవారం సాయంత్రం ఎల్ఈడీ లైట్లు గ్రామస్తులకు అందజేశారు. దాంతోఆప్రాంతవాసులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

నూతన ప్రెస్‌క్లబ్‌కు వాటర్ కూలర్ వితరణ

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ :స్థానిక పెద్ద బజార్ చేపల మార్కెట్ సమీపం లోని, నెల్లూరు జిల్లా జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్ కు వాటర్ కూలర్ ను శ్రీ సుందర్ హిమ్మత్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వితరణ చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో కూలర్ ను ఫౌండేషన్ వ్యవస్థాపకులు దినేష్ జైన్ వితరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దినేష్ జైన్ మాట్లాడుతూ శ్రీ సుందర్ హిమ్మత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నిత్యం అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పేదలకు అన్నదానం, దుప్పట్లు పంపిణి, మూగ జీవాలకు ఆహారం అందజేత తదితర సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా జర్నలిస్టు భవన్ లో జర్నలిస్టుల కోసం వాటర్ కూలర్ను తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వితరణ చేశామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టుల కోసం వాటర్ కూలర్ను ఇచ్చినట్లు తెలిపారు. అలాగే రానున్న వేసవికాలంలో జర్నలిస్టులు చల్లటి నీరును తాగాలనే ఉద్దేశంతో కూలర్ను వితరణ చేసామని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీను, సురేష్, సీనియర్ జర్నలిస్టు ఇసనాకుల మల్లికార్జున్ పాల్గొన్నారు.

మాకు రక్షణ కల్పించి, న్యాయం చేయండి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : తన కుమారుడు నుండి తమకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలని మనుబోలు గ్రామం, కె.ఆర్ పురం, బీసీ కాలనీకి చెందిన ఆశం సురేష్ కోరారు. ఈ మేరకు స్థానిక నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు ముగ్గురు పిల్లలు అని తెలిపారు. చిన్నప్పుడు నుంచి తన పిల్లలను అల్లారుముద్దుగా పెంచి పోషించి, వివాహాలను చేసినట్లు తెలిపారు. తన కుమారుడు వాళ్ల అత్తారింటికి ఇల్లరికం వెళ్లాడని తెలిపారు. తనను, తమ కుటుంబాన్ని వదిలి తమ కుమారుడు ఇల్లరికం వెళ్లిపోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. కాలక్రమేణా తన భార్య అనారోగ్యం బారిన పడడంతో వైద్యశాలలో చేర్పించినట్లు తెలిపారు. తన భార్య వైద్యం ఖర్చులకు తన కుమారుడు ఏమి ఇవ్వలేదని, కుమార్తెలు ఆర్థిక సాయం చేశారని తెలిపారు. అయినప్పటికీ తన కుమారుడు కూడా రాలేదని వాపోయాడు. తన భార్యకు వైద్య సేవలు చేసినప్పటికీ మరణించిందని తెలిపారు. తన కుమారుడు అతని భార్య తమ ఇంటిని, స్థలాన్ని ఆక్రమించుకున్నారని తెలిపారు. అనంతరం తన పైనే పోలీసులకు ఫిర్యాదు చేశాడని తెలిపారు. తన సమస్యను అధికారులు గుర్తించి న్యాయం చేయాలని వేడుకున్నాడు.

బుర్రను కలిసిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-లింగసముద్రం : కందుకూరు వైసీపీ సమన్వయకర్త బుర్ర మధుసూదన్ యాదవ్ను మండల పరిధిలోని పెదపవని గ్రామానికి చెందిన వైసిపి నేతలు మంగళవారంకలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుర్ర విజయమే మా లక్ష్యం అని నిరంతరం గ్రామంలో విస్తృతంగా పర్యటించి ఆయన విజ యానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

భూ సమస్యలను తక్షణం పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి లవన్నకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాల్లో,మండలకేంద్రాలలో సోమవారం స్పందన కార్యక్రమం జరుగు తుందని, ప్రజల నుండి విరివిగా అర్జీలు వస్తున్నాయని, వాటిని సంబం ధిత అధికారులు పరిశలించాలని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే పై సమస్యల పరిష్కారం కోసం ఆర్డీఓస్థాయిఅధికారిని నియ మించాలని,తహసీల్దారుకార్యాయలలో పొలాలు, స్థలాలు,భూసంబంధిత సమ స్యలు ఎక్కువగా వస్తున్నాయని, వాటి కోసం అర్జిదారులు మండల, జిల్లాకేంద్రాల చుట్టు తిరుగుతున్నారని, వారిక మండల కేంద్రంలోనే పరిష్కార మార్గాలుచూపాలన్నారు. ఇతర సమస్యలను పరిశీలించడం, పరిష్కార దిశగా పనిచేయాలన్నారు. అలాగే అన్ని కార్యాల యాలలో సిసి టీవీల పర్యవేక్షణ బాధ్యతలను కూడా పై అధికారి అప్ప చెప్పాలన్నారు. అక్కడ ఏ ఏ విభాగాల వారీగా ఏ ఏ పనులు చేస్తారో డిస్ప్లే బోర్డ్ లను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. పై కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరు దినేష్ నాయుడు, కార్యదర్శి దామెర్ల శివప్రసాద్, సహాయ కార్యదర్శి గంజం పెంచలప్రసాద్ , కోశాధికారి కోసూరూ సుధీర్, కార్యవర్గ సభ్యులు తాళ్ళ పేంచలకుమార్ గౌడ్, సిహెచ్ నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

8వ డివిజన్ నవాబుపేటలో ఖలీల్అహ్మద్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని8వ డివిజన్ నవాబు పేటలోని కుమ్మరివీధి, బలిజవీధి, తది తర ప్రాంతాలలో నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎండి. ఖలీల్అహ్మద్ కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సామాన్యుడ్నైన నాకు ఒక అవకాశం ఇచ్చి, నగర నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పిం చారన్నారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా రోడ్లు తవ్వేసి వెళ్లిపోయి, ప్రస్తు తం మళ్లీ వచ్చి ఏవేవో హామీలు ఇస్తున్నారని ప్రజలు ఎవరూనమ్మద్దని తెలియజేస్తున్నానన్నారు. మన ప్రభుత్వం వచ్చాక నగర శాసనసభ్యులు అనీల్ కుమార్ ఆధ్వర్యంలో డ్రైనేజీలు రోడ్లు వేసి, అన్నిరకాలుగా నగరాన్ని అభివృద్ధి దిశలో నడిపించారన్నారు. రాబోవు ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలపరిచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొగళ్లపల్లి కామాక్షీదేవి, వైఎస్ఆర్‌సిపి నాయకులు దొంతాల రఘు, తదితరులు పాల్గొన్నారు.

రాపూరు మండలాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తా : నేదురుమల్లి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పట్టణంలో మూడు రోజుల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రెండవరోజు మం గళవారం కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు,వెంకటగిరి నియో జకవర్గ సమన్వయకర్తనేదురుమల్లి రామకుమార్ రెడ్డి శివాల యం వీధి,పెద్ద పీర్ల చావిడి,కడియాల పాళేం, మొగల్ వీధి,తూర్పుఅగర్తకట్ట,పడమటి అగర్తకట్ట, మల్లమ్మ గుంట గడప గడప కు మన ప్రభు త్వం కార్యక్రమంలో జగనన్న పథా కాలు అందుతున్నాయి లేదా అని అడు గుతూ ప్రతి ఒక్కరికి అందుతు న్నాయని ప్రజలు అప్యా యంగా పలకరించారు.రాపూరు తెలుగు గంగ అతిథి గృహంలో మీడియా సమావేశంలో నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి మాట్లాడుతు గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్ర మం పెట్టడానికి కారణం సచివాలయ పరిదిలో ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్నాయి లేదా వారి సమస్యల గురిం చి తెలుసుకున్నారు. సమస్యను పరిష్క రించేం దుకు అభివృద్ధి కోరకు సచివాలయంకు 50 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నాలుగేళ్లగా నియో జకవర్గ అభివృద్ధికి ఎంఎల్ఏ ఆనం రామనారాయణ రెడ్డి ఆటంకంగా మారారని, నియోజ కవర్గంలో అభివృ ద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు.రాపూరు టౌన్‌లో సోమవారం మంగళవారం కలిసి 19 వందల ఇళ్ళు తిరిగానని, రాపూరు మండలాన్ని అభివృద్ధి పరుగులు పెట్టిస్తానన్నారు.నియోజవర్గంలో అసంపూర్తిగా ఉన్న పనులను పరుగులు పెట్టిస్తా మని నేదురుమల్లి రామకుమార్ రెడ్డి విడియో తో మాట్లాడా రు.ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రాపూరుమండల ప్రము ఖులు బత్తిన పట్టాభి రామిరెడ్డి,మండల వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి మండల జెసి ఎస్ ఇంచార్జీ దందొలులక్ష్మీ నారాయణ రెడ్డి, వైఎస్ఆర్ సిపి తిరుపతి పార్లమెంట్ మైనారిటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఖాదర్ భాషా,ఏటూరు బ్రదర్స్ మొరళీ రెడ్డి,విజ య శేఖర్ రెడ్డి దుగ్గిరెడ్డి నరసిం హ రెడ్డి,మాదమాల పిచ్చిరెడ్డి, రాపూరు సర్పంచ్ భూప తి జయమ్మ, ఎఎంసి మాజి వైస్ చెర్మన్ గంగిశెట్టి వేంకటే శ్వర్లు, బండి రత్నాకర్ రెడ్డి,పట్టణ వైఎస్ఆర్ సీపీ అధ్య క్షులు గుండు రాఘవయ్య, షాదిమంజిల్ చెర్మన్ గౌస్ పీర్,అబ్దుల్ గని, రాష్ట్ర ఎస్పి,ఎస్సీ,బిసి మైనారిటీ యు నైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ ఆరిఫా, వర బాబు,పంగిలి పిల్లి వేంక టేశ్వర్లు,గోళ్ళ కొండయ్య, మం డల నారకులు ,కార్యకర్తలు,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అవినీతిపై కాణిపాకంలో ప్రమాణం చేస్తావా సోమిరెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు: సర్వేపల్లి నియోజకవర్గంలో శాసనసభ్యులుగా, మంత్రిగా పనిచేసే న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అవినీతికి ఎవరు పాల్పడ్డారో కాణిపాకంలో వినాయకుని వద్ద ప్రమాణం చేసేందుకు రావా లంటూ మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, తాళ్లపూడి పంచాయతీ ఉప సర్పంచ్ అల్లంపాటి గోపాల్ లు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని వైసిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గా, సర్వేపల్లి నియోజక వర్గంలో వరుసగా రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా, ప్రస్తుతం మంత్రిగా విధులు నిర్వహిస్తున్నాడు అన్నారు. ప్రతినిత్యం ప్రజల సంక్షేమం కోసం, నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేస్తున్నాడని, ప్రతిరోజు నియోజక వర్గంలో తిరుగుతూ ఏ ఇంటి ఊళ్లోనైనా సమస్యలు ఉన్నాయంటే తాను ముందుండి ఆ సమస్యలను పరిష్కరిస్తున్నాడన్నారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పై, పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి పై ఆరోపణలు చేస్తూసోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నీతులు గురించి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సంపాదించిన అక్రమ సంపాదనతో కర్ణాటకలో పవర్ ప్రాజెక్టు వంటివి ఏర్పాటు చేసుకున్నాడు తప్ప ప్రజల సమస్యలు ఏనాడు పట్టించుకోలేదని తెలిపారు. అలాగే యాష్ పాండు

నిర్మాణంలో కూడా సోమిరెడ్డి అవినీతి తో కోట్లు సం పాదించాడన్నారు. అలాగే ప్రాజెక్టుల వారిని బెదిరించి కమిషన్లు కూడా దండుకు న్నారని వారు ఆరోపిం చారు.టిడిపిలోనే సోమిరెడ్డి మళ్లీ సర్వేపల్లి లో అభ్యర్థి అంటే ఒప్పుకోవడం లేదని, అలాగే నియో జకవర్గంలో తనకు విలువనిచ్చే వారు కూడా లేరని, అలాంటి వ్యక్తికి సర్వేపల్లి ప్రజలు ఓటు వేసే పరిస్థితి కూడా లేదని వారు తెలిపారు. ఇప్పటికే సర్వేపల్లి ప్రజలు 4 పర్యాయాలు ఓడించిన నేటికీ సోమిరెడ్డి సర్వేపల్లిని పట్టుకుని వేలా డడం సరికాదన్నారు.అలాగే మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి 100 కోట్లు సంపా దించాడని చెబుతున్నా సోమిరెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డిమం డలంలో మండలంలో పార్టీని ఏకతాటిపై ఉంచుతూ, అందర్నీ కలుపుకొని పోతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తమ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తున్నటువంటి వ్యక్తిపై అలాంటి ఆరోపణలు చేయడం విచారకరమన్నారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రజల హృదయాల్లో గూడుకట్టుకుని ఉండడాన్ని సహించలేని సోమిరెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారు తెలిపారు. అలాగే సర్వేపల్లి లో టిడిపి సోమిరెడ్డికి టిక్కెట్ ఇచ్చే పరిస్థితిలో కూడా లేదని తెలిపారు.

వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సియామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కె వాణి ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ వృద్ధుల ఆశ్రమంనవలాకుల గార్డెన్స్ నెల్లూరు రూరల్మండలంనందు న్యాయవిజ్ఞాన సదస్సుజరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కే వాణి మాట్లాడుతూ న్యాయసహాయం భారతదేశంలో వ్యక్తుల మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టటమే గాక అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని అన్నారు. సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించ లేరన్నారు. పౌరునికిన్యాయపాలనఅందుబాటులో లేదన్నారు.అయితే 39 (అ) రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణా ళికలతో ప్రజలకు ముఖ్యంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్న వర్గాలకు నిరక్షరాస్యులకు అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయం అందజేయాలన్నారు. ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా న్యాయ సేవ అధికార సంస్థలను ఏర్పాటు చేసి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మహిళలకు అందజేయాలని సంకల్పించిందన్నారు. చాలామంది తల్లిదండ్రులను వృద్ధులను సీనియర్ పౌరులను వారి బిడ్డలు బంధువులు నిర్లక్ష్యం చేయడం ఇంటినుండి బయటకు గెంటి వేయడం జరుగుతుందన్నారు. వృద్ధాప్యంలో ఎలాంటి వారి రక్షణ కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజెన్ల పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. అలాగే మీకు ఏమైనా సమస్యలు ఉంటే మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎస్ఏ రావూఫ్ తదితరులు పాల్గొన్నారు.

రాపూరు మండలంలో 4674 మందికి పోలియో చుక్కలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలో ఆదివారం నుండి మం గళ వారం (మూడు రోజులు) వరకు జరిగిన పోలియో చుక్కలు కార్య క్రమంలో రాపూరు మండలం, వేప నాపి పిహెచ్‌సి, రాపూర్ కో లోకేటెడ్ పిహెచ్‌సి మొత్తం 3 రోజులు కలిపి 4654 మంది 0-5 ఇయర్స్ పిల్లలకు గాను 4674 మంది పిల్లలకు పోలి యో చుక్కలు వేసి 100.4 % సాధించడం జరిగింది ఈ కార్యక్రమం విజ యవంతం సహకరించిన ధన్యవాదములు తెలియ చేస్తున్నట్లు వేపినాపి పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారి తెలియచేసారు.

బిజెపి, వైసిపి,టిడిపి,జనసేన పార్టీలను వ్యతిరేకించండి.సిపిఎం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే - ప్రజా ఉద్యమాల రథసారథి సిపిఎం ను ఆదరించండి. బలపరచండి. వామపక్ష, కాంగ్రెస్ కూటమికి ప్రజా మద్దతును అందించండి అనిసిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కోరారు. సిపిఎం నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలోమంగళవారం బాలాజీ నగర్ లోని సిపిఎం నగర కమిటీ కార్యాలయంలోపత్రికా విలేకరుల సమావేశం నిర్వహిం చారు.ఈ సమావేశంలో సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, మాదాల వెంక టేశ్వర్లులుఈ సందర్భంగామాట్లాడుతూ నెల్లూరు నగరంలోసమస్యలు తిష్టవేసిఉన్నాయనివాటిని పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని అన్నారు. డ్రైనేజీ,దోమల సమస్య, టిడ్కో గృహాలు,జగనన్న ఇల్లు, మంచినీరు, పారిశుధ్యం సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోయి ఉన్నాయని అన్నారు. ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతున్నాయని అన్నారు. సిపిఎం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికలలో సిపిఎం, వామపక్షాలు, కాంగ్రెస్ లౌకికవాద పార్టీలను గెలిపించాలన్నారు.

పేద నాయి బ్రాహ్మణ కళాకారులకు వాయిద్య పరికరాలు బహుకరణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పేద నాయి బ్రాహ్మణ కళాకారులకు తల్లిదండ్రులు లేని కళా కారుల పిల్లలకు ఉచిత డోలు నాదస్వరం బహు కరించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైఎస్ ఆర్సిపి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కందు కూరు వాస్తవ్యులు వల్లూరి. కోటేశ్వర రావు. ఈ సందర్భంగా వల్లూరి కోటేశ్వరరావు మాటా డుతూ పాకల గ్రామంలో ప్రతి సంవత్సరం లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం సందర్భంగా తమ తల్లిదండ్రులైన కీర్తిశేషులు వల్లూరు బాలకోటయ్య శేషమ్మ జ్ఞాపకార్థం తాను, తన సోదరులు వల్లూ రు సాంబశివరావు ప్రతి సంవత్సరం నాయి బ్రాహ్మణ పిల్లలకు ఉచితంగా నాదస్వరం డోలు పంపిణీ చేసినట్లు తెలిపారు. న్యాయవాది వసంతలక్ష్మి మాట్లాడుతూ పేద పిల్లలు నాయి బ్రాహ్మణులు ఎవరైనా తమ దృష్టికి తీసుకొస్తే తాము వారికి ఫీజులు,బట్టలు, పుస్తకాలు ఉచితంగా అందజేసా మని తెలిపారు. కొత్తకోట వెంకటరావు, సుశీల దంపతులు ఈ కార్య క్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాకల శ్రీహరి, కొత్తకోట శ్రీని వాసులు, పాకల నాయి బ్రాహ్మణులు పాల్గొని జయప్రదం చేశారు.

కొండ బిట్రగుంటలో ఉభయదారుల సమావేశం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్నవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుండి 25 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నందున అవసరమైనఏర్పాట్లు చేసేందుకు దేవస్థానం ఉభయకర్తలతో మంగళవారం దేవస్థానంసమావేశ మంది రంలో సమావేశం నిర్వహించారు. ఏటా జరిగే బ్రహ్మోత్సవాలకంటే ఈ సంవత్సరం మరింతబాగా నిర్వహించేందుకు, దూరప్రాంతాల నుండి తరలివచ్చేభక్తులకు అన్ని సౌకర్యాలుకల్పించేలాచర్యలు తీసుకోవడంతో పాటు దేవస్థానం ప్రాంగణంఆధ్యాత్మికతను సంతరించుకునేలా దాతలు ఉభయకర్తలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆరవ రాధాకృష్ణ కావలిమాజీఏఎంసి దేవరాల సుబ్రహ్మణ్యం పాలకమండలి సభ్యులు ఒట్టూరు మాల్యాద్రి ఆస్థాన పండితులు తదితరులుపాల్గొన్నారు.

జయహో బిసి సభకు తరలిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర -ఉదయగిరి : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జయహో బిసి డిక్లరేషన్ సభకు బీసీలను రావాలని పిలుపునిచ్చింది మంగళవారం ఈ సందర్భంగా తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో సుమారు 50 వాహ నాల్లో మంగళగిరి నంబూరు సభకు తరలి వెళ్లారు. జయహో బిసి డిక్లరేషన్ సభకు వేలాది నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు తెలుగుదేశం పార్టీ బీసీలను గుర్తించినంతగా రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీ గుర్తించలేదని బిసి నాయకులు అన్నారు ఈ సందర్భంగా జై తెలుగుదేశం జై చంద్రబాబు జై జై నారా లోకేష్ జై జై కాకర్ల సురేష్ అనే నినాదాలతో పట్టణ వీధులు మార్మోగాయి.

అక్రమకేసులకు భయపడేది లేదన్న కోటంరెడ్డి అనుచరులు..

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ఎదుట మంగళవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. నెల్లూరు రూరల్ వైసీపీ అభ్యర్థి, ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ 33 డివిజన్ కార్పొరేటర్ మంజుల భర్త హజరత్ నాయుడుని స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ విషయం తెలిసిన టీడీపీ నేతలు, కోటంరెడ్డి అనుచరులు భారీగా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు కరణం హజరత్ నాయుడు, మదన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిపై గత ఏడాదిన్నర కాలంగా పోస్టులు పెట్టిన వారిని కూడా విచారణకు పిలవాలని డిమాండ్ చేశారు.పోస్టులు షేర్ చేస్తేనే అరెస్టులు చేస్తా గత సంవత్సర కాలంగా అదే పని చేస్తున్న వారిపై ఏంచర్యలు తీసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారుఅధికార పార్టీ తరపున వేధింపులుచేస్తేసహించమనిపేర్కొన్నారు

కాపునేత మెతుకు రాజేశ్వరిని ఓదార్చిన కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర- బిట్రగుంట : బోగోలుకు చెందినకాపునేత రామిశెట్టివెంకటసుబ్బారావుచారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు మెతుకురాజేశ్వరి భర్త మెతుకు రమేష్ సోమవారంరాత్రి మృతి చెందినవిషయంతెలుసుకున్న కావలి టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గంఅభ్యర్థి కావ్యక్రిష్ణారెడ్డి మంగళవారం బోగోలులోని వారి నివాసానికివెళ్లి రమేష్ భౌతిక ఖాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు తనప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోగోలుమండల టీడీపీఅధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి ఎల్. సుధీర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విజయ్ సాయి రెడ్డిని కలిసిన జడ్పీటిసి మోడీ

విశాలాంధ్ర-ఉదయగిరి : నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని స్థానిక జడ్పీటిసి మోడీ రామాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఉదయగిరి నియోజకవర్గం స్థిస్థితిగతులను చర్చించారు రానున్న ఎన్నికల్లో పార్టీని బలవంతం చేయడంతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు.

జిల్లా తెదేపా నాయకుల్ని కలిసిన కాకర్ల సురేష్

విశాలాంధ్ర-ఉదయగిరి : జిల్లా తెలుగుదేశం పార్టీ పార్టీ నాయకులను తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ కలిశారు మంగ ళవారం నెల్లూరులోని రాష్ట్ర తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాజీ మంత్రి ఆనం రామనారా యణ రెడ్డి రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని వారి స్వగృహాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కాకర్లకు పలు సూచనలు సలహాలు చేశారు.

10న సిద్ధం సభను జయప్రదం చేయండి

ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-ఆత్మకూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మేదరమెట్ల హైవే వద్ద మార్చి 10వ తేది జరగనున్న సిద్ధం సభను జయప్రదం చేయాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరులోని క్యాంపు కార్యాలయంలో సిద్ధం సభకు సంబంధించి జెసీయస్ కన్వీనర్లకు పార్టీ కార్యాలయం వాళ్లు అందచేసిన ప్రచార సామాగ్రిని ఎమ్మెల్యే మేకపాటి అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి ఎక్కువ మంది కార్యకర్తలకు సిద్ధం సభకు తరలి వచ్చేలా నాయకులు ర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు నిర్వహించిన సిద్ధం సభల కంటే మేదరమెట్ల సభ చరిత్రలో నిలిచిపోయేలా అత్యధిక సంఖ్యలో జన సమీకరణ చేసి ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లేలా చూడాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేసిన సంక్షేమ పాలన ప్రజలందరికి మళ్లీ గుర్తుకు వచ్చేలా సిద్ధం సభను జయప్రదం చేద్దామని అన్నారు. ఆయన వెంట జెసీయస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్

ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మర్రిపాడు మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, కౌన్సిలర్లు కామాక్షయ్య నాయుడు, మొలబంటి రాజశేఖర్, నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, కలాం, పూసల వెంకటరమణ, హరికిషోర్, అబ్దుల్లా, మణి, అశోక్ తదితరులు ఉన్నారు.

దేశ రక్షణ నా బాధ్యత..ఉదయగిరి రక్షణ కాకర్ల బాధ్యత.వీపూరి విష్ణువర్ధన్ రావు

విశాలాంధ్ర-వరికుంటపాడు : దేశ కోసం కంటిమీద కునుకు లేకుండా మైనస్ డిగ్రీ చలిలో కూడా దేశ రక్షణలో సంతోషంగా విధులు నిర్వహిస్తామని వరికుంటపాడు మండలం కోటాయిపల్లి గ్రామానికి చెందిన భారత మిలటరీ సైనికుడు వీపూరి విష్ణువర్ధన్ రావు అన్నారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి, ఇక్కడి ప్రజల జీవన విధానం మెరుగు పరచడానికి కాకర్ల సురేష్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆయన అన్నారు. గడచిన రెండు సంవత్సరాలకు పైగా ఉదయగిరి నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల్లో ఏ గడపలో కష్టం ఉన్న ఆ గడపకు ప్రత్యక్షంగా వెళ్లి వారిని ఓదార్చి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వారికి ఆర్థిక సాయం, వైద్య సదుపాయం అందిస్తూ నియోజకవర్గ ప్రజలతో మమేకమైన కాకర్ల సురేష్ ను ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారన్నారు. దేశ రక్షణ నా బాధ్యతని, ఉదయగిరి రక్షణ కాకర్ల సురేష్ బాధ్యత అని స్పష్టం చేశారు.

పీడ చీడలతో మామిడి రైతుల కుదేలు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలో ఉద్యాన పంటల లో పేరు ఎన్నిక గల మామిడి పంట చీడ పీడల తో మామిడి రైతుల ను కుదేలు చేస్తున్నాయి. వాటినుండి రైతులను కాపాడి రైతులకు అవగాహన కలిపించాలిసిన ఉద్యానవన శాఖ అధికారులు గాఢ నిద్రమత్తు వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పేను బంక పూత ను పిందెను హరిస్తూ రైతులకు బాధ ని మిగులుస్తున్నాయి.రైతులు ఎరువులు దుకాణాలను ఆశ్రయించి వారు ఇచ్చిన మందులు పిచికారీ చేస్తున్నారు. దాని వల్ల పెట్టుబడులు పెరుగుతున్నాయి తప్ప ఫలితం ఏమి ఉండటం లేదని అలాంటి పీడ చీడలు నుండి పంటని కాపాడుకోలేక పోతున్నామని రైతులు వాపోతున్నారు. లక్షల లో పెట్టుబడులు పెట్టి ఎన్నో మందులు కొట్టినా ఉపయోగం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.ఇకనైనా ఉద్యానవన శాఖ అధికారులు స్పందించి శాస్త్ర సాంకేతిక నిపుణులు సలహాలు సూచనలు రైతులకు అందేలా చూడాలని రైతులు దీనంగా వేడుకొంటున్నారు.ఎవరు ఎన్ని చెప్పినా ప్రకృతి పగపట్టినా అధికారులు మొహం చాటేసి పట్టించుకోక పోయినా మండల రైతులు మాత్రం తమ అనుభవం కూడబెట్టుకొని ముందుకు వెళ్తున్నారు.వీరికి అధికారుల శాస్త్ర వేత్తల అవసరం ఎంతైనా ఉంది అని చెప్పాలి.

రూ.3.55 లక్షల వార్షిక వేతనం.. 15 మంది "ప్రకాశం" విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఆర్.కె. ఇన్ఫో సిస్టమ్స్ కార్పొరేట్ కంపెనీ సోమవారం ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన ఇంటర్వ్యూలో 15 మంది ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను ఎంపిక చేసింది. డెవలప్మెంట్ ఇంజనీర్లుగా వీరిని ఎంపిక చేసి ఆఫర్ లెటర్లను మంగళవారం మెయిల్ ద్వారా పంపినట్లు టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ హెడ్ ఆఫీసు గా ఉన్న ఆర్కే సిస్టమ్స్ హైదరాబాద్ బ్రాంచ్ కి తమ విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. ఉద్యోగ నియామకాల సంక్షోభ సమయంలో ఏడాదికి 3.55 లక్షల వేతనంతో తమ విద్యార్థులను ఎంపిక చేసుకోవడం హర్షదాయకమని కరస్పాండెంట్ రామయ్య పేర్కొన్నారు. అలాగే కంపెనీ హెచ్.ఆర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ విజయ శ్రీనివాస్, ప్లేస్మెంట్ ఆఫీసర్ బాలకృష్ణ, సిస్టమ్స్ నిర్వహకురాలు సుమలత లకు రామయ్య అభినందనలు తెలిపారు.

అన్నిస్థానాలు వైకాపా గెలుస్తుంది: మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి :నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని పార్లమెంటుతోపాటు ఏడు నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని స్థానిక నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దుత్తలూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ధ్యాన మందిరంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా నాయకులు కార్యకర్తలు ఆయన గెలుపు కోసం ఎనలేని కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మొదటిసారిగా నెల్లూరుకు వస్తున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకాలని కావలి నుంచి నెల్లూరు వరకు వేలాది వాహనాల్లో లక్షలాదిమంది కార్యకర్తలు నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో తాను గెలవబోతున్నానని తెలిపారు. అనంతరం మండలాల వారి బూతు కన్వీనులతో సమావేశమై రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన సూచనలు సలహాలతో పాటు దిశా నిర్దేశం చేశారు. నెల్లూరు నగరంలో పార్లమెంట్ స్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. కావున పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకపాటి అభినయ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ అలీ అహ్మద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎనిమిది మండలాల కన్వీనర్లు నాయకులు బూతు కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగం, పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అవగాహన

విశాలాంధ్ర - బిట్రగుంట : భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు ఓటు హక్కు వినియోగం పై అవగాహన పోలింగ్ శాతాన్ని పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో నోడల్ ఆఫీసర్ రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని అధికారులు ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వెంకటరత్నంతో కలసి ఆయన మాట్లాడుతూ స్వీప్ 2024(సిష్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) లో భాగంగా ప్రతి మండలంలో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్ ఏర్పాటుచేసి ఓటర్స్ అవేర్నెస్ ఫోరం ద్వారా ప్రస్తుతంఉన్న 73.7% పోలింగ్ శాతాన్ని మరింత ఎక్కువగాపెంచేందుకు అవసరమైనచర్యలు తీసుకోవలసి ఉందన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలుదాటి కొత్తగాఓటును నమోదుచేయించుకున్న వారు వికలాంగులు, వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటే పోలింగ్ శాతం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కావలివెలుగు ఏపి ఎం కాంతారావు బోగోలు మండల డిప్యూటీ తాసిల్దార్ జూలియాబాయి సీనియర్ సహాయకురాలు విజయలక్ష్మి విఆర్ఓలు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా మహాశివరాత్రి ఏర్పాట్లు

విశాలాంధ్ర - ఉలవపాడు :మండల కేంద్రమైన ఉలవపాడు లో వేంచేసి ఉన్న పార్వతి సమేత నీలకంటేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఏర్పాట్లు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా స్వామి అమ్మవార్ల ఉత్సవాలు కు చెందిన కరపత్రం ఆలయ అధికారులు విడుదల చేశారు.మంగళవారం అంకురార్పణ తో ప్రారంభం అయ్యి సోమవారం ఏకాంత సేవ తో ముగుస్తాయి.మహాశివరాత్రి రోజు రాత్రి కైకాల కులస్థుల చే లింగోద్భవం కార్యక్రమం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఆదివారం స్వామి అమ్మ వార్ల కల్యాణ మహోత్సవం ఉభయదారులు అయిన కైకాల కుల పెద్దలు ,పెద్ద సెట్లు ,భక్త బృందం పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే అన్ని చర్యలు చేపట్టి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగర్తలు చేపట్టనున్నట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.